



మీకు అధిక శక్తి ఉండవలెను



మీరు అశ్రద్ధగానుండి అలసియున్నారా? మీరు జవసత్త్వ హీనంగానున్నారా? అయితే మీకు గ్లూకోవిటా కావాలి గ్లూకోవిటా మీకు శక్తినికలిగిస్తుంది. గ్లూకోవిటాయందు తక్షణం జీర్ణమగునట్టి రూపంలో ముఖ్యావశ్యకమైన నెత్తురు-చక్కెర లున్నవి—కాబట్టి గ్లూకోవిటా మీకు కావలిసినప్పుడల్లా మీకు అవసరమైనటు వంటిశక్తిని, జవసత్త్వములను గలిగించును. గ్లూకోవిటా యందున్న విటమిన్‌లు మిమ్ములను బలంగాను, జవసత్త్వంగాను ఆరోగ్యంగాను వుంచును.

ఏజెంట్లు. మెస్సర్స్ ప్యారీ & కో లిమిటెడ్.

మూర్తి మనసుకి తాను ఆకాశంలో వెళిపోతున్నట్లుగా వుంది. అంతా వెలుగు. అక్కడక్కడ చీకటి తునకలు. చీకటిని కోసుకుంటూ సుహా వేగంగా వెళ్ళిపోతున్నాడు. ఎవరూ తోడులేరు. ఎక్కడికో వెళిపోతున్నాడు. ఎక్కడికో అతడికే తెలియదు. అయినా పోతున్నాడు.

సౌన్దన డాక్టరురావటం వల్ల నిద్రబతిమాలుతున్నా విసకుండా ఇంజెక్షన్ ఇవ్వటమూ, తాను బాధతో గిలగిలలాడిపోవటమూ ఇంకా అతడికి గుర్తుంది. తన మొహంలోకి చూస్తూ వచ్చే యేడుపుని అణచుకుంటూ, "ఎలావుందండీ!" అన్న ఆ అమ్మాయి గుర్తొచ్చింది. ఆపిలుపు ఇంకా చెవుల్లో వినపడుతూనే వుంది. అరే! ఆ అమ్మాయి ఇప్పు డేమైంది? ఒక్కక్షణమూ తనని విడిచిపెట్టకుండా అంటిపెట్టుకుని, నిద్రాహారాలుమాని, ఎవరత్తుకపోతారో తనపొత్తిళ్లనని కాచుకూర్చున్న ఆ అమ్మా యేది? ఇన్నాళ్ళు ఆ అమ్మాయి కాపుదల అంతా వ్యర్థమైనట్లేనా? ఎవరో తనని ఆ అమ్మాయినుంచి చేరు చేశారే! ఆ అమ్మాయిఏమరిం దేమో! ఎక్కడుంది? మూర్తి క్రిందికేపుకి తొంగిచూశాడు. అతడికి విపరీతంగా భయం పుట్టింది. చెప్పలేని ఆశ్చర్యం కలిగింది.

ఆఇల్లు తనకుబాగాగుర్తు. అదేఇల్లు. అదేహాలు. చిత్రంగావుంది. ఇంకో మూర్తి అచ్చం తనలాటి మూర్తే, తనలాంటియేఖర్మం(!)లనే, వరండాలో అచేతనంగా పడుకుని వున్నాడు. అచ్చం అడవిలో పడిపోయిన సత్యవంతుడిలా. ఏదీ మరి సావిత్రి! ఇప్పు డా కథంతా ఎందుకు?

తాను అక్కడపడుకునివున్నాడు. అదేమిటి? ఆ అమ్మాయి అంతలా యేడుస్తుందేం! కడుపు తరుక్కుపోయేలా యేడుస్తున్నది. తనపాదాలు ఎత్తుకుని ముఖంమీద వొత్తుకొంటున్నది. యేడుస్తున్నది. తన చుట్టూ చాలమంది చేరారు. ఆ అమ్మాయిని అంతా వోదారుస్తున్నారు.

ఆ అమ్మాయికి మరీ యేడుపెక్కువౌతున్నది.

వెక్కి వెక్కి యేడుస్తోంది.

అరే! తాను ఇలా కదలిపోతున్నాడేం. అక్కడ ఆ ఇంట్లో ఏం జరుగుతుందో చూదామని కుతూహలంతో వుంటే ఎవరో నెట్టుకపోతున్నట్లు కదలిపోతున్నాడు. అక్కడే కాసేపు నిలుద్దామంటే వశం కావటంలేదు. వెళ్ళిపోతున్నాడు. ఇప్పుడు ఇంకా వేగంగా వెళ్ళిపోతున్నాడు.

తనని ఎవరో రెక్కలు పట్టుకొని యీడ్చుకపోతున్నట్లుగావుంది. ఎంతవిదిలించుకున్నా వాళ్లు వదలిపెట్టటం లేదు. వైనవాళ్లు కనపడటంలేదు. బలంగా పట్టుకున్నారు. చిత్రంగావుంది! వాళ్లు కనపడకపోగా స్పృశించటానికి ప్రయత్నించినా లాభంలేకుండావుంది. అయినా తనని మహావేగంతో లాక్కుని పోతున్నారు. వాళ్ళతో అలానే వెళ్ళిపోతున్నాడు.

విచిత్రమైన విషయం ఏమిటంటే తనకి ఎంతదూరం అలా పరిగెత్తుకుని వెళ్లిపోతున్నా అలుపు కలగటంలేదు. హాయిగావుంది.

"ఏమిరా మనుషుల్లారా (మీరు మనుషులేనా?!) ఎక్కడికి నన్నిట్లా లాక్కుపోతున్నారు. పాప. ఆ అమ్మాయి ఎలా వుందో చూడాలని వుందినాకు" అన్నాడు మూర్తి. తన ఆమాయకత్వానికి వాళ్లునవ్వుకున్నారులావుంది. వాళ్ళ నవ్వులో ఆ భావం ధ్వనించింది. వాళ్ళిలా పలికారు.

"ఏమనిషీ! నువ్వు నీ పిచ్చి వదిలిపెట్టుకో. ఆ అమ్మాయి దారి ఆ అమ్మాయిది. ఇక నీదారి నీది. లోకసామాన్య విషయంగురించి అంతలా ఆలోచించకు. ఇప్పుడు నీవు వెళ్లేచోట ఇంకా చిత్రవిచిత్రమైన విషయాలు చూస్తావు" ఆ మాటతో మూర్తికి ఉత్సాహం వచ్చింది.

ఉత్సాహంతోపాటే వేగంకూడా హెచ్చినట్లు గమనించాడు. ఎండిపోయి, చివికిపోయి, కృశించిపోయిన తన శరీరానికి ఇంత బలమూ ఉత్సాహమూ ఎలావచ్చాయా?అని ఆశ్చర్యం కలిగిం దలిడికి. కొత్త ఆత్మ ప్రవేశించిందిలావుందితనలో.ఇప్పుడేహాయిగా వుంది.శారీరక,మానసికబాధలేమీలేవు. తుడిచిపెట్టిన అద్దంలావుంది ఆత్మ!

అలా, అలా కొంతదూరం నడిచాక అక్కడో పెద్దనది వచ్చింది. ఇదేమిటా అని చూశాడు మూర్తి. ఆశ్చర్యం. అబ్బ ఎంతదుర్గంధం. చీమూ, నెత్తురూ కలయిక. ఎంతసుందో పడి కొట్టుకుంటున్నారు.ఆ ఉధృతానికి అందులోనే మునుగుతేల్తున్నారు. పాపం! ఆవలి ఒడ్డుకు చేరుకోలేక పోతున్నారు. అతడికి విపరీతంగా భయమైంది.

"నన్ను కూడా ఇందులో తోస్తారా" అన్నాడు యేడుపుగొంతుకతో.

"మీరేం భయపడకు" అన్నారు వాళ్ళు.

అలా అన్నారో లేదో తాను అవతల వొడ్డునవున్నాడు. భలే ఆశ్చర్యమైంది. వాళ్ళెవరో భలేమంచివాళ్ళనిపించింది.

అనతిదూరాన ఓ యువకుడూ యువతీ నిలబడి గొంతులు చించుకుంటున్నారు. యుద్ధగీతంలావుంది. వాళ్ళు కళ్ళలోంచి రక్తాశ్రులు తొణుకుతున్నాయి.

"వాళ్ళెవరు?" అన్నాడు మూర్తి.

"వాళ్ళా! విప్లవ కారులు!" ఆ అదృశ్యవ్యక్తులు చెప్పారు.

మూర్తికి ఆశ్చర్యమైంది. తాను వెళ్ళిపోతున్నాడు.

దూరంనుంచి వాళ్ళ పాట వినిపిస్తోంది:

"స్వర్గానికి నిచ్చెనెందుకయ్యా!
వైతరణికి వంతెన కడదాం"

మూర్తికి నిజమనిపించింది. విప్లవకారులు మంచివాళ్ళు అనుకున్నాడు. ఆ మాట వైకి అన్నాడు. అతడి కింతలో గుర్తుకొచ్చింది. ఆమాట వైకి అనకూడదని. ఇక్కడ అనవచ్చునేమో! ఇన్నాళ్ళనుంచీ తన ఇల్లుగల ఆదేశంలో ఆమాట వైకి అనకూడదు. తప్పు! చాలా బాధపడాల్సి వస్తుంది.

ఆ పాట వినవచ్చినట్లే వినపడి ఆగిపోయింది.

అలా నడచి నడచి వచ్చి వచ్చి వో పెద్ద పట్నంముందు, ప్రాకారం ముందుఆగిపోయినాడు. భలేచిత్రకుని అతడిలా చెప్పాడు.

"ప్రతిమనిషిలోనూ కొన్ని బలహీనతలుంటాయని మాకు తెలుసు. ఆ బలహీనతలని మేం లెక్కలోకి తీసుకోం. తరువాత పశ్చాత్తాప పడే వ్యవహారాలను చూస్తే మాకు జాలి. నీవుంచు నీ గురించి గొప్ప చెప్పకూడదు అయినా ఒకటే గుర్తు. నువు నుంచివాడవైనందు వల్లనే దారిలో కనపడిన నదిలో మునుగకుండా ఇక్కడకు రాగలిగావు. ఆత్మలు చంపుకోకుండా తాను నమ్మిన దానిని ధైర్యంగా విశ్వసించేవాళ్ళను మేము మంచివాళ్లకింద చదుకుడతాము"

మూర్తికి కొన్ని కొన్ని సంగతులు చప్పున స్ఫురించాయి. తాను నమ్మి ఎన్నోనాళ్లు చర్చించుకొని వ్రాసిన వ్యాసం వ్రాసి బయట పెట్టినందుకు తాను బాధలుపడాల్సి వచ్చింది. అధికారవర్గనాళ్ళు, ఆ వ్యాసం వ్రాసినందుకుగాను తనని బాధలపాజ్జేశారు. 'ఇప్పు డీ దేవదూతకు ఆ విషయం చెపితే' అనుకున్నాడు.

ఆ దేవదూత మధురంగా నవ్వాడు.

"నువు ఆలోచిస్తున్న విషయాలు నాకు తెలుసు"అన్నాడు.

"విశేషాలు చూదువుగాని రా" అన్నాడు.

అతడు ముందు నడుస్తున్నాడు.

మూర్తి వెనకాల డుస్తున్నాడు.

వెళ్ళి వెళ్ళి పెద్ద భవనంలో ప్రవేశించారు వాళ్ళు.

"ఇక ముందు యీగదిలోవుండాలి నువ్వు" అని చూపించాడు మూర్తికి. మూర్తికి పరమ సంతోషమైంది. చాలా మంది భవనంలోని గదులోంచి మూర్తిదుట్టూ వచ్చి చేరారు. ఆప్యాయంగా పలకరించారు. ప్రయాణం సుఖంగా జరిగిందిగదా అని పరామర్శించారు. వాళ్ళను చూస్తే మూర్తికి ప్రాణంలేచివచ్చింది. 'నిజమైన మనుషులు' అనుకున్నాడు వాళ్ళనుచూసి. వాళ్ళందరి మొఖాల్లోనూ వో కుతూహలం తొంగి చూస్తున్నది. అంతా ఏదో ప్రశ్న అడగాలని ఆందోళనపడుతున్నట్టుగా వుంది వాళ్ళ వాలకం.

'ఇప్పుడే వస్తాను' అని దేవదూత వెళ్ళిపొయ్యాడు. వాళ్ళంతా ముక్తకంఠంతో అడిగారు.

"ప్రజలంతా సుఖంగావున్నారా? పాలితులు...పాలకులు అనే భేదం లేదుకదూ."

మూర్తికి ఏం చెప్పాల్సిందీ తోచలేదు.

"ప్రజకి సుఖంలేదు" అని చెప్పాడు.

వాళ్ళ మొహాల్లో విచారం స్ఫుటంగా అగుపించింది.

ఇంతలో దేవదూత వచ్చాడు.

మూర్తి దేవదూతతో ఇంకో చోటకు వెళ్ళాడు. అక్కడ కొంత సుంది వాడిపోని పూలమాలలు మెడలందున వేళాడుతుండగా కూర్చుని వున్నాడు. వాళ్ళ నెక్కడో చూసినట్లుగావుంది మూర్తికి. పోల్చుకుందామని ప్రయత్నం చేశాడు. కాని సాధ్యంకాలేదు.

దేవదూతని అడిగాడు వాళ్ళని గురించి.

"వాళ్ళా? ప్రజలకోసం త్యాగం చేసినవాళ్ళు. ప్రజలకోసం పాటుబడినవాళ్ళు. ప్రజలకోసం ప్రాణాలర్పించినవాళ్లు. వాళ్లు అదుగు. వాళ్ళ మెడలందు సంతసపుకంఠంలోని పారిజాత పుష్ప మాలలు వేళాడుతున్నాయి. చూడు! ఇక్కడ చిన్నా, పెద్దా భేదంలేదు. ప్రజలకోసం ప్రాణాలర్పించినవాళ్ళు అంతా సమానంగా గౌరవింపబడతారు. ఒకనాడ్య మార్గాన్నిచూపి, పరిభర్య జీవితాన్ని ప్రసాదించి, పరిజాతిని, పరిదేశాన్ని, పరిఖండాన్ని జాగృతం చేసిన మహాపురుషులు వాళ్ళు" అని చెప్పాడు దేవదూత. వాళ్లకు నమస్కరించి బుద్ధయింది మూర్తికి. మనసులోనే నమస్కరించాడు. ఇంకో చోటుకు కదిలిపోయారు వాళ్లు.

చక్కటి పచ్చటిగడ్డి మైదానాలలో చల్లని చెట్లనీడన రంగు రంగుల పువ్వుల తీగెల మధ్య మనుషులు ఏవేవో కమ్మగా పాడుకుంటున్నారు. చీకూ చింతాలేదు. వాళ్ళముఖాల్లో కావలసినంత తృప్తి. దివ్యమైన తేజస్సు.

"వాళ్ళెవరు?" అని అడిగాడు మూర్తి.

"వాళ్ళా! వాళ్లు కవులు. కళాకారులు. తమ పాటలచే ప్రజల కష్టనిష్ఠురాలను కావ్యవస్తువులుగా మార్చి వాళ్ళ హృదయాల్లోని చీకటిని పారద్రోలినవాళ్ళు. శోకం, ఆకలి, భీతి, దైన్యం, మంచెత్తగా తమ గీతాలను ఆలపించి, తమ కళాఖండాల ప్రదర్శించి వెలుగు పుంతలు చూపిన వాళ్ళు. హృదయాలకు ఆనందాన్ని ప్రసాదించిన వాళ్లు, వాళ్ళు యీ లోకంలో చక్కని పెలయేళ్లమధ్య, సుందరతరులతాగుల్మములమధ్య, రంగురంగుల పువ్వుల మధ్య, హాయిగా బ్రతుకుతారు."

"వాళ్ళు ధన్యులు" అనుకున్నాడు మూర్తి.

దేవదూతతో ఇలా అన్నాడు:

"నాకిక్కడే బావుంది. ఈ లోకాన్ని విడిచిపెట్టిపోలేను నేను. అక్కడ మా లోకంలో ఎక్కడ చూసినా ఈర్ష్యా, ద్వేషం, కపటం కార్పణ్యం,వర్గాలుకలహాలు అశాంతి, యుద్ధభయం, భీతి...ఇవే... ఇక్కడే హాయి."

దేవదూత నవ్వాడు. "ఇంకా ముందుకుపద!" అన్నాడు.

ఒకచోటఆగి మూర్తి గజగజ వణికిపోయినాడు. అతడు హృదయంలో శూలంపెట్టి గుచ్చినట్లు అయింది. కళ్ళవెంట నీళ్ళు తిరిగాయి. అబ్బ! ఎంతఘోరం "వీళ్ళిలా ఎందుకు హింసింప బడుతున్నారు?" అని బాధాసమ్మిశ్రితమైన కంఠంతో అడిగాడు.

"మానవుడా! వీళ్ళకోసం కన్నీళ్లు కార్చకు, వీళ్లు నీచులు, వీళ్లు దేశద్రోహులు, వీళ్ళు ఇలా శిక్షింపబడవలసిందే. నీతి నియమాలు లేకుండా బ్రతికిన వాళ్ళు వీళ్ళు. విశృంఖల వర్తనులు, అధికారాన్ని దుర్వినియోగం చేసినవాళ్లు, సుదోన్మత్తులై సాటి వాళ్ళను బాధలుపెట్టిన వాళ్లు. ఇరుగో ప్రాజెక్టులను నిర్మించేప్పుడు లంచాలు తిన్న ఇంజనీర్లు, కంట్రాక్టర్లు, దోపిడీగాళ్ళు వీళ్ళు ఇలాహింసించబడతారు. తన ధర్మాన్ని గంగలో గలిపి, కక్కుర్తిపడి బీదప్రజలకు మందులివ్వక చంపిన డాక్టర్లు, వీళ్ళు ఖూనీకోర్లు. ఇంకా చాలామంది ఇటువంటి వాళ్ళు, అధికార బలదర్పితులు, ధనమదాంధులు, యజమానులు, బానిసలనుచేసి, రక్తమాంసాలు పీల్చించిన వాళ్ళు. వీళ్ళు." మూర్తి ఆశ్చర్యపోయినాడు.

వాళ్ళను చూసి బాధపడ్డాడు. జాలిపడ్డాడు. విచారపడ్డాడు. దేవదూతతో "ఇక్కడొద్దు ఇంకపోదాం పద"మన్నాడు.

"దంపుడు"

చిత్రకారుడు: శ్రీ కళ్యాణ్ ప్రసాద్‌శర్మ.

పించింది. పెద్దపెద్ద వేటకుక్కలు కట్టివేసివున్నాయి గేటుముందు. అవి తనని చూసి అరుస్తునేమోనని హడలిపోయినాడు. కాని అరవలేదు. బంగారపు తలుపులు తెరుచుకున్నాయి. వీధులవెంట నడుస్తుంటే ఎంతో ఆశ్చర్యం కలిగింది. అలా పోయిపోయి రాజుగారిల్లులా వుంది అది. దాని ముందు నిలిచిపోయినాడు.

తనతో ఇంతవరకూ వచ్చిన వాళ్లిద్దరూ చప్పున తన రెక్కలు వదిలిపెట్టేసి ఎటో వెళ్ళిపోయారు. వాళ్ళు మంచివాళ్లు. వాళ్ళన్నా బావుండేవోను. ఏమైనారో!

కాని ఇంతలోనే తనచుట్టూ వెలుగు చిమ్ముతుండగా వోమనిషి వచ్చి తలవంచి నమస్కరించాడు.

మూర్తికి నిర్ఘంటయింది. అలాటి వెలుగు నిండిన, రత్నాలు తాపబడ్డ కిరీటం గల మనిషి తనకు నమస్కరిస్తుంటే-తాను నమస్కరించాలనుకున్నాడు.

తాను కలపిన తన చేతులు తనకు కనిపించలేదు. మొదటినుంచీ అంతా చిత్రంగావుంది. ఇదికూడా చిత్రమే. అనుకున్నాడు.

తనవేపు చూసుకుంటే తాను తనకు కనపడలేదు. అంతాచిత్రం. ఇంతలో తన యెదుట నిలబడిన ఆ దేవదూత ఇలా పలికాడు.

"ఓ పరిశుద్ధాత్మా! నువ్వు ఆశ్చర్యపడనవసరంలేదు మంచివాళ్లు యీ దేశంలో సుఖపడతారు. సంచిచెడులు బరువుని ఇక్కడచూచి లెక్కలు కడతారు. ఇది ఒక న్యాయస్థానం న్యాయాధీశుల తీర్పు తు. ఇ. తప్పవు అనులు రపి తీరుతాయి. ఇచ్చటి పరిపాలు చూడాలని వుందా?"

తనకి చెమటపోయినట్లయింది.

"మరి నేను మంచివాణ్ణా?" అని అడిగాడు.

"నువ్వు మంచివాడివే కాబట్టి ఇక్కడకి వచ్చావు. నువ్వు ఆ పాపపుకూపంలో పడిపోయి వుంటే నీ పాపాలు నీ పుణ్యాలు తూచి తీర్పు చెప్పేవాడ్ని